## అడల్ట్స్ ఓన్లీ!

# రేగుపళ్ల అమ్మాయి

**-కె. లక్ష్మీకాంతమ్మ**

''రేగుపళ్లు అమ్మే అమ్మాయిలో ఇంత అందమా?'' ఆశ్చర్యంగా అనుకున్నాడు నిశాంత్.

మనిషి నల్లగానే ఉంది. అయితేనేం ఎంత చక్కటి విగ్రహం? ఎంత పొందికైన అవయవ సంపద?

పాపం ఎర్రటి ఎండలో రేగిపళ్లు అమ్ముతోంది. నిజంగా ఎంత కష్టజీవి?

నిశాంత్‌కి రేగు పళ్లంటే అసహ్యం. అదోరకమైన వాసన వేస్తాయనీ, పురుగులుంటాయనీ వాటి జోలికి పోడెప్పుడు.

కానీ ఆ అమ్మాయిని చూస్తుంటే అతనికి రేగు పళ్లు కొనాలనిపించింది.


''ఏయ్ అమ్మాయ్!'' అని చప్పట్లు కొట్టి పిలిచాడు.

వీధెంట పోతున్న ఆ అమ్మాయి క్షణమాగి ''నన్నేనా?'' అన్నట్లుగా చూసింది.

''నిన్నే... ఇలారా'' అన్నాడు నిశాంత్.

ఆమె గేటు తీసుకుని లోపలికి వచ్చింది.

గేటుకి ఒకింత చేరువుగా ఉన్న కానుగ చెట్టు కింద నీడలో నిలబడింది.



నిశాంత్ వరండా మీంచి క్రిందకు దిగి ఆమెకేసి నడిచాడు.

''రేగు పళ్లు ఎలా ఇస్తున్నావ్?'' అడిగాడు ఆమెని సమీపించాక.

''గిద్ద రెండు రూపాయలు'' ఆమె నెత్తిమీద నుంచి గంపని క్రిందకు దింపుతూ చెప్పింది.

నిశాంత్ చూపు అప్రయత్నంగా ఆమె వక్షస్థలం మీద పడింది. ఆమె వక్షోజాలు కళ్లల్లో గుచ్చుకుంటాయేమో అన్నట్లుగా మొనదేలి ఉన్నాయి. ఉండడానికి ఆమె ఎద మీద పమిట అంటూ ఉన్నా అది దాచాల్సిన వాటిని దాచడంలేదు. ఎద పొంగులు మధ్యగా సాగి భుజం మీంచి అవతలికి పోయిందేతప్ప.

ఎంతైనా యువకుడు కాబట్టి కొద్దిక్షణాలపాటు అక్కడి నుంచి చూపు మరల్చుకోలేకపోయాడు.

''ఎన్ని గిద్దలిమ్మంటారు?''

ఆమె ప్రశ్నతో ఉలిక్కిపడి అతికష్టమ్మీద చూపు మరల్చుకున్నాడు. 'ఒక్కటే' అనబోయి ''రెండివ్వు'' అనేశాడు.

ఆమె రేగు పళ్లు కొలుస్తుంటే ''ఈ బుట్టలోని పళ్లన్నీ అమ్మితే నీకెంతొస్తుంది?'' అని అడిగాడు.

అధిక ప్రసంగం అని తెలుసు. అయినా అడగాలనిపించింది.

''యాభై రూపాయలు'' ఆమె చెప్పింది.

''అందులో నీ పెట్టుబడిపోను నీకెంత మిగుల్తుంది?'' ఇదీ అధిక ప్రసంగమే. అయినా అడగకుండా వుండలేకపోయాడు.

"ముప్పై రూపాయలు" ఆమె ముక్తసరిగా చెప్పింది.

తళుకులీనుతున్న ఆమె ఒంటిరాయి ముక్కుపుడకని చూస్తుంటే అతనిలో సడెన్‌గా ఓ ఆలోచన వచ్చింది.

"రోజంతా కష్టపడితే నీకు ముప్పైరూపాయలొస్తాయన్నమాట. నీకు వంద రూపాయలిస్తాను. నిన్ను ఓ ఫోటో తీసుకోనిస్తావా?" అని అడిగేశాడు ధైర్యంచేసి.

"నా ఫొటోనా? నా ఫొటో మీకు దేనికి?" ఆమె ఆశ్చర్యంగా చూసింది.

"ఫోటోలు తీయడం నా హాబీ. నువ్వు చాలా చక్కగా వున్నావు. అందుకని..."

"మరి తీశాక నాకో ఫొటో ఇస్తారా?"

చెప్పకనే ఆమె తన అంగీకారాన్ని తెలియజేసేసరికి సంతోషంతో ఉబ్బితబ్బిబయ్యాడు నిశాంత్. "తప్పకుండా" అన్నాడు నవ్వుతూ.

"సరే అయితే" అంది ఆమె కొలిచిన రేగుపళ్లని తిరిగి గంపలోకి వొంపేస్తూ.

"నువ్విక్కడే వుండు. నేనింట్లోకెళ్లి కెమెరా తీసుకొస్తాను" అని ఆమెతో చెప్పి ఇంట్లోకి దాదాపు పరుగులాంటి నడకతో వెళ్లాడు నిశాంత్.

అతని వద్దనున్నది డెవలపింగ్ అండ్ ప్రింటింగ్‌తో నిమిత్తం లేకుండా తీసిన వెంటనే ఫోటోలొచ్చేసే ఇంపోర్టెడ్ కెమెరా.

అతను కెమెరాతో తిరిగొచ్చి "ఆ గంప నెత్తిన పెట్టుకుని చెట్టు మొదట్లో నుంచో" అన్నాడు ఆమెతో.

ఆమె అతను చెప్పినట్లే చేసింది.

అతను ఆమె అందాన్ని తన కెమెరాలో బంధిస్తుంటే మేడమీది పోర్టికోలోంచి జత కళ్లు ఆ దృశ్యాన్ని ఒకింత విస్మయంగానూ, రవ్వంత ఈర్ష్యగానూ చూశాయి.

అతను తన చేతికి ఫోటో అందిస్తుంటే "ఓలమ్మో! అప్పుడే ఫుటో వచ్చేసిందా?" అంది విస్మయంగా.


"మరేంటనుకున్నావ్. ఇది ఇంపోర్టెడ్ కెమెరా" అన్నాడు నిశాంత్ నవ్వుతూ.

అంటే ఏమిటో అర్థం కాకపోయినా "అంటే ఏమిటి?" అని అడగలేదామె.

అతనిచ్చిన ఫోటోని జాకెట్లో దాచుకుంటూ "రేగుపళ్లు ఎందులో పొయ్యను?" అని అడిగింది.

ఆమెకి వంద రూపాయల నోటు అందిస్తూ "రేగు పళ్లు అవసరం లేదులే వెళ్లు" అన్నాడతను.

ఆమె అతనికేసి విస్మయంగా చూసింది.




★★★

మనసు కుతకుత ఉడికిపోతున్నట్టే అనిపించింది ప్రవీణకి.

హూ... వలచి వచ్చిన ఆడది చులకన అంటారు ఇందుకే కాబోలు!

తన అంతటి అందగత్తె, నేను మిమ్మల్ని ప్రేమిస్తున్నానంటూ లేఖ రాస్తే 'సారీ నాక లాంటి అభిప్రాయం లేదం'టూ ఆ లేఖని తిరిగిచ్చేసిన అతను ఆఫ్టరాల్ ఒక రేగుపళ్లు అమ్మే అమ్మాయిని చూసి ఎంతగా టెంప్ట్ అయిపోయాడు!

నల్లగా తుమ్మమొద్దులా ఏం బావుందని అది?

కాకపోతే వక్షద్వయం కనిపించేలా పైట వేసుకుంది అంతే!

అంత మాత్రానికే చొంగలు కార్చుకుంటూ ఏకంగా ఫోటోలు కూడా తీసెయ్యాలా?

హూ! ఎంతైనా మగబుద్ధి మగబుద్దే!

తను కూడా అలా పైట వేసుకుంటే అప్పుడు తను కూడా ఓ అందగత్తెలా కనిపిస్తుందేమో అతని కంటికి?

అలా అనుకుంటుంటే ఆమెలో ఏదో కసిలాంటిది చెలరేగింది. కసి లాంటిది కాదు కసే. తనని తిరస్కరించిన మగాణ్ణి తన చుట్టూ శలభంలా తిప్పుకోవాలన్న కసి.

తన ఆడతనం ఓడిపోకూడదన్న కసి!

అందంగా వుంటాడు. ఎంకాం పాసయ్యాడు. మంచి ఉద్యోగం చేస్తున్నాడు. పైగా కులం కూడా ఒకటే. అన్నివిధాలా తనకి సరైన జోడనిపించి పరోక్షంగా తన ప్రేమని ఎన్నివిధాలుగా వ్యక్తం చేసినా అతను గ్రహించకపోతుండడంతో అతనిమీద ఏర్పడిన ఇష్టంకొద్దీ సహజమైన బిడియాన్ని సైతం ప్రక్కకు నెట్టి తానుగా అతని ప్రేమలేఖ అందిస్తే 'సారీ నాక లాంటి అభిప్రాయంలేదు' అని ఒక్క ముక్కతో మనసుని ముక్కముక్కలుగా చేసేశాడు అతను.

అలాంటిది ఆఫ్టరాల్ ఆ రేగుపళ్ల అమ్మాయిని చూసి అంత ఇదైపోవడం దేనికి?

ఆ రేగుపళ్ల అమ్మాయిపాటి చేయదా తను?

అలా ఆలోచిస్తున్నకొద్దీ ఆమెలో ఏర్పడిన కసి మరింత ఉధృతం కాసాగింది.

★★★

"ప్రవీణా!" విస్మయంగా అన్నాడు నిశాంత్ "ఏమిటీ అవతారం?"

పిక్కలదాకా వున్న పొట్టి లంగా, వక్షద్వయాన్ని దాచకుండా వాటి మధ్యగా సాగి భుజం మీదుగా వీపుమీద వేళ్లాడుతున్న నైలాన్ ఓణి, ముడేసిన జుట్టు సిగలో ఓ ముద్ద బంతి పువ్వు.

## A జోక్స్

**అసహ్యం!**

భార్యాభర్తలు గొడవ పడుతున్నారు. భార్య మీద అనుమానంతో కోపంగా తిడుతున్నాడు భర్త.

"పాపిష్టిదానా...నీ శీలం మంచిది కాదు. నువ్వు మన పాలవాడితోనూ పోస్ట్‌మేన్‌తోనూ కూరలవాడితోనూ చివరికి పక్కింటి కారు మెకానిక్‌తో కూడా అక్రమ సంబంధం పెట్టుకున్నావు"

"ఆపండి... ఆ కారు మెకానిక్ అంటే నాకు పరమ అసహ్యం" చిరాగ్గా అంది భార్య.

**-గుత్తుల శ్రీనివాసరావు** (దొంతికుర్రు)

**నటన**

అమాయకంగా శోభనంగదిలోకి అడుగుపెట్టిన భార్యతో భర్త- "నేనేం చేసినా మౌనంగా వుంటున్నావు, నీకేం తెలియదా?" అన్నాడు.

"అన్నీ తెలిసినా కూడా తెలియనట్టే వుండమని మా బామ్మ చెప్పింది" ఠక్కున చెప్పేసింది భార్య.

**-విక్కీ** (కరీంనగర్)

**రెండో రోజు**


శోభనం గదిలో ఎదురుచూస్తున్న రాజు భయం భయంగా పాలగ్లాసుతో వచ్చిన రాణితో- "మీ పెద్దవాళ్లు ఏం చెప్పి పంపించారు?" అనడిగాడు.

"మీరేం చేసినా ఏం చెప్పినా అన్నిటికీ సరేననమని చెప్పారు. మరి మీ పెద్దాళ్లు ఏం చెప్పారు మీకు?" అమాయకంగా అడిగింది రాణి.

"మొదటిరోజు కదరా! అమ్మాయిని భయపెట్టొద్దని చెప్పారు"

"అయితే రేపు రెండో రోజు భయపెడుదురుగానీ గుడ్‌నైట్"

**-కళాకేశవ్** (తాడేపల్లిగూడెం)




అచ్చం మధ్యాహ్నం తను ఫోటో తీసిన రేగుపల్ల అమ్మాయి వేషధారణే. ఆమె నవ్వింది.

''ఇలా వుంటే నేను కూడా మీకు నచ్చుతానేమోనని...'' క్రీగంట కవ్వింపుగా చూస్తూ అంది.

''డోంట్ టాక్ రబ్బిష్. ఇలా వుంటే నచ్చుతావని ఎవరన్నారు?''

''ఎవరో చెప్పాలా! ఇలా అన్నీ బైటేసుకుని వచ్చినందుకేగా మధ్యాహ్నం ఆ కర్రిదాన్ని, ఆ రేగుపల్ల అమ్మాయిని చూసి అంతగా టెంప్ట్ అయ్యారు. నేను మిమ్మల్ని ప్రేమిస్తున్నాను. మీ మనసును గెల్చుకోవాలంటే మీకు నచ్చేలా వుండాలికదా''! మితిమీరిన కసి ఆమెను ఉన్మత్తురాల్ని చేసింది. అందుకే అసభ్యంగా మాట్లాడుతున్నానేమోనన్న ఆలోచన కూడా రాలేదామెకు.

నిశాంత్ నిశ్చేష్టుడయ్యాడు క్షణకాలంపాటు.

''ఏంటి ప్రవీణా ఇది చిన్నపిల్లలాగా?'' అన్నాడు తేరుకున్నాక ''అయితే నేనా అమ్మాయి ఫోటో తీస్తుంటే నువ్వు చూశావన్నమాట''

''ఆ... చూశాను. ఫోటో తీయడమే కాదు, దానికి డబ్బులివ్వడం కూడా చూశాను. ఎక్కడన్నా రహస్యంగా కలుసుకోమని చెప్పారా?'' ఆమె వ్యంగ్యంగా అంది.

''డోంట్ బీ ఫూలిష్. నేనా అమ్మాయి అందానికి వెర్రెత్తిపోయేంకాదు ఆమెని ఫోటో తీసింది.''

''డోంట్ బ్లఫ్. దానిమీద అంత వ్యామోహం పుట్టకపోతే దాని ఫోటో తీస్తారా? మీరలా వెర్రెత్తిపోవడానికి కారణం ఇదుగో ఇలా అన్నీ కనిపించేలా అది డ్రెస్ చేసుకోవడమేనని నాకు తెల్సు. చూడండి. నన్ను కూడా బాగా చూడండి. ఏం నేను ఆ రేగుపల్ల అమ్మాయి పాటి చేయనా?''

ఆమె ఉక్రోషంగా అలా అంటుంటే అతనికామెలో నిజంగానే ఓ పసిపాప కనిపించింది.

''ఎందుకు ప్రవీణా! నిన్ను నువ్వు ఆ అమ్మాయితో పోల్చుకుంటావు? నువ్వెక్కడ? ఆ అమ్మాయెక్కడ?'' అన్నాడు లాలనగా. ఆ మాటల్లో ''నువ్వామెకన్నా ఎన్నోరెట్లు గొప్పదానివి'' అనే భావం ఉన్నా దాన్ని ప్రవీణ పట్టించుకోలేదు.

''ఆ సంగతి తెల్సుకుందామనే ఇలా వచ్చాను. దాన్లో వున్నదేంటి? నాలో లేనిదేంటి?'' అంది మరింత ఉక్రోషంగా.

''ఆమెలో ఏదో వుందనీ, నీలో ఏదో తక్కువైందనీ నేను ఎప్పుడన్నాను?''

''అనకపోయుండవచ్చు. కానీ నా ప్రేమని అఫ్టరాల్‌గా తీసిపారేసిన మీరు... దాన్ని చూసి అలా టెంప్ట్ అయిపోవడం ఏమిటి? అంటే మీకు ప్రేమించే మనుషులు అవసరం లేదుగానీ కోరిక తీర్చే మనుషులు కావాలన్నమాట. అదే మీ మనస్తత్వం అయితే రండి. ఆ తీర్చుకునే సరదా ఏదో నాతోనే తీర్చుకోండి. కనీసం ఆ తర్వాతనైనా నన్ను ప్రేమించడం ప్రారంభించండి. ఎందుకంటే ఏ విషయంలోనూ ఓడిపోవడం నేను సహించలేను'' ఆమె తన ఓణీని తీసి అతని కాళ్లముందు కుప్పగా వేసింది. ''రండి''

''ప్రవీణా!'' అతను మందలింపుగా అరిచాడు.

చటుక్కున దండెమీదున్న టవల్నందుకుని ఆమె ఎదమీద కప్పాడు. ఆమె ప్రవర్తనని అతను బరితెగింపుగా అనుకోలేకపోయాడు. అతనికింకా ఆమెలో ఓ పసిపాప కనిపిస్తూనే వుంది. పదహారు పదిహేడేళ్ల వయసులో యవ్వనం అయితే కనిపిస్తుందేమోగానీ మానసికంగా మాత్రం ఏ ఆడపిల్లయినా ఇంకా అపరిపక్వదశలోనే వుంటుంది.

''నువ్వు చాలా అర్థరహితంగా ప్రవర్తిస్తున్నావు ప్రవీణా! ఈ అవతారంతో నువ్విలా రావడం మీ మమ్మీగానీ, డాడీగానీ చూస్తే ఇంకేవన్నా వుందా? గోవిందు మాస్టారి రికమెండేషన్‌వల్ల బ్రహ్మచారినైనా నాకు ఇల్లు అద్దెకిచ్చారు. మీవాళ్లు ఇన్నాళ్లూ నేనెంతో బుద్ధిమంతుణ్నన్న నమ్మకంతో ఉన్నారు. ఇప్పుడు మనిద్దర్నీ ఇలా చూస్తే ఏమనుకుంటారు? నేను నిన్నేదో రంగంలోకి దింపాననుకుని నన్ను తూలనాడి బైటకి పంపేస్తారు. అందువల్ల ఇద్దరికీ చెడ్డపేరు వస్తుందేతప్ప అంతకుమించి లాభమేమీ వుండదు. ప్లీజ్ నీ ఓణీ తీసుకుని అర్జంటుగా ఇక్కడ నుంచి వెళ్లిపో'' అతను బ్రతిమాలుతున్నట్లుగా అన్నాడు.

''నేను వెళ్లను'' ఆమె మొండిగా అంది ''డాడీ ఊళ్లో లేరు. మమ్మీ కూడా ప్రస్తుతం ఇంట్లోలేదు. రాధాబాయి ఆంటీ వాళ్లింటికి వెళ్లింది. ఇంకో గంటదాకానీ రారు. నాకు మీ ప్రేమ కావాలి. నేను ఎలాగైనా సరే మిమ్మల్ని గెలిచితీర్తాను'' ఆమె మరింత మొండిగా అంది.

''ఇంపాసిబుల్''

''ఏం...ఎందుకని?''

''నాకు ఇప్పటికే మా అక్కయ్య కూతురు ఉషతో పెళ్లి నిశ్చయం అయిపోయింది కాబట్టి. తను ప్రస్తుతం ఫైనలియర్ డిగ్రీ చదువుతోంది. అదైపోగానే నేను తనని పెళ్లి చేసుకోబోతున్నాను''

పాల పొంగుపై చన్నీళ్ల చిలకరింత. అతని మాటలకు ఆమె హతాశురాలయ్యింది.

''ని...నిజంగానా?'' ఒంట్లోని శక్తినంతా ఎవరో లాగేసినట్లనిపించి నీరసంగా అడిగింది.

''నిజమే ప్రవీణా! ఇందులో అబద్ధం చెప్పాల్సిన పనేముంది?''

''ఆమె నాకన్నా అందంగా వుంటుందా?'' ఎందుకడిగిందో ఆమెకే తెలియదు. అడగాలనిపించింది. అడిగేసింది అంతే!

''లేదు'' అతను అడ్డంగా తలాడించి చెప్పాడు. ''అసలా మాటకొస్తే తను హేండీకేప్డ్. పోలియోవల్ల చిన్నతనంలోనే ఒక కాలు చచ్చుబడిపోయింది. రక్తసంబంధం వున్న నేనే తనని చేసుకోకపోతే ఇంకెవరు చేసుకుంటారు చెప్పు. అందుకే నేను తనని చేసుకోవడం ఒక బాధ్యతగా భావిస్తున్నాను. నేను నీ ప్రేమని తిరస్కరించింది నువ్వు అందంగా లేవనే, ఇంకోకందుకోకాదు ప్రవీణా! నువ్వేకాదు దివి నుండి ఏ దేవ కన్య దిగి వచ్చినాకూడా ఈ విషయంలో నన్నెలాంటి ప్రలోభానికి గురి చేయలేదు. ఇట్స్ ట్రూ''

వక్షద్వయం కనిపించేలా పైట వేసుకుందిఅంతే! అంత మాత్రానికే చొంగలు కార్చుకుంటూ ఏకంగా ఫోటోలు కూడా తీసెయ్యాలా?

ఆమె ఏమనుకున్నదో ఏమోగానీ ఇంకేం మాట్లాడకుండా అతని కాళ్ల దగ్గరున్న ఓణీని చేతుల్లోకి తీసుకుని చకచకా అక్కడి నుంచి వెళ్లిపోయింది.

★★★

మూడునెలల తరువాత ఒకరోజు-

''బోర్ కొడుతోంది. ఏదన్నా నావెల్ వుంటే ఇవ్వండి'' అంటూ తన రూమ్‌కొచ్చిన ప్రవీణ చేతికి అప్పుడే వచ్చిన ఓ టెలిగ్రామ్‌ని అందించాడు నిశాంత్.

ఇప్పుడు ప్రవీణ ఒక ప్రేమికురాలు కాదు. జరిగినదంతా మర్చిపోయి అతనితో ఫ్రెండ్లీగా వుంటున్న ఒక మంచి అమ్మాయి.

''ఏంటది?'' ఆమె అడిగింది.

''చూడు నీకే తెలుస్తుంది'' అన్నాడు అతను.

ఆలిండియా లెవెల్లో నిర్వహించబడిన ఒక ఫోటోగ్రఫీ కాంపిటీషన్‌లో అతను పంపిన ఫోటోకి ప్రథమ బహుమతి వచ్చినట్లుగా ఇన్‌ఫాం చేస్తూ ఇచ్చిన టెలిగ్రాం అది.

''హార్టీ కంగ్రాచ్యులేషన్స్'' అంది ప్రవీణ.

''థాంక్యూ! ఆ కాంపిటీషన్‌కి నేను పంపిన ఫోటో ఎవరిదో తెలుసా?'' అన్నాడు నిశాంత్.

''ఎవరిది?'' ఆమె అడిగింది.

''రేగుపల్ల అమ్మాయిది'' అతను చెప్పాడు.

''అంతేకాదు, మరో నిర్ణయం కూడా తీసుకున్నాను. బహుమతి పదివేలలో అయిదువేల రూపాయలు ఆ రేగుపల్ల అమ్మాయికి ఇవ్వబోతున్నాను'' ★